అరుణాచలగిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

చైతన్యపురి: తమిళనాడులోని అరుణాచలగిరి ప్రదక్షిణకు దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్‌–2 డిపో నుంచి ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు మేనేజర్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ నెల 11న రాత్రి 7లకు దిల్‌సుఖ్‌నగర్ నుంచి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరణాచలం చేరుకుంటుంది. 13న మధ్యాహ్నం బయలుదేరి 14న సాయంత్రం ఆరుగంటలకు హైదరాబాద్ చేరుకుంటుందని పేర్కొన్నారు. టికెట్ ధర రూ. 3800 ఉంటుందని బుకింగ్ కోసం ఆర్టీసీ వెబ్‌సైట్ ద్వారా, లేదా ఏటీబి ఏజంట్ వద్ద బుక్ చేసుకోవచ్చన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు


బ్రహ్మోత్సవాలకు హాజరైన లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ సౌత్ కాలనీలో భూలక్ష్మీదేవి–గణపతిస్వామి శ్రీవేణుగోపాలస్వామి ఆలయ 6వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం పట్ల ఆయన కాలనీవాసులను అభినందించారు. అందరు భగవంతుని దివ్య ఆశిస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సురేష్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పార్కుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి


పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్: డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తీలలోని పార్కుల్లో మౌలిక వపతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. తిరుమలహిల్స్ కాలనీలోని పార్కును బుధవారం ఆమె జీహెచ్‌ఎంసీ హార్టీకల్చర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పార్కుల్లో పచ్చదనం పెంపొందించి, ఆయా కాలనీవాసులకు ఆహ్లాదకర వాతావరణం అందించేలా అధికారులతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పార్కుల్లో తాగునీటి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ హార్టీకల్చర్ సూపర్‌వైజర్ మహేష్, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తాం


మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

మన్సూరాబాద్: ఎల్‌బీనగర్‌లో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ కారుడు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్‌లోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తామని పేర్కొనడంతో ముందస్తుగా పోలీసులు నాయకులను అరెస్టు చేయటంపై మండిపడ్డారు. పోరాటాల పురిటిగడ్డ అయిన ఎల్‌బీనగర్‌లో శ్రీకాంత్‌చారి విగ్రహాన్ని ఏ విధంగా ప్రతిష్ఠించారో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామన్నారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ ఏర్పాటుకు ఉద్యమించిన ఆయన బావి తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలిచారన్నారు.

సన్మానం


శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న హేమంత్ కేశవ్ పాటిల్, యాదయ్య

లింగోజిగూడ: జీహెచ్‌ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ ఏఎంసీగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన శ్రీనివాస్‌గౌడ్, హయత్‌నగర్ సర్కిల్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు పదవీ విరమణ వీడ్కోలు సభ లింగోజిగూడలోని క్రాంతి క్లబ్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొని పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించారు.

కొనకుండ ఉండలేరు..!


విక్రయానికి సిద్ధంగా వివిధ రకాల మట్టికుండలు, పాత్రలు

- మట్టికుండలకు ఆదరణ
- వంటకాలకు మట్టి పాత్రల వినియోగం
- జోరందుకుంటున్న విక్రయాలు

మలక్‌పేట: మట్టిపాత్రలు అనాదిగా వాడుకలో ఉన్నాయి. వేసవి వచ్చిందంటే మట్టికుండకు ఆదరణ ఎక్కువగా ఉంటుంది. మట్టికుండ అంటేనే చల్లదనానికి మారుపేరు. అల్యూమినియం, స్టీలు, ఇతర పాత్రల వినియోగంతో వీటికి ఆదరణ తగ్గింది. ఆధునిక (మెటల్) వంటపాత్రల వాడకం ద్వారా రోగాలు మనిషిని చుట్టుముడుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో మళ్లీ జనం ఆలోచనలో పడ్డారు. ఆరోగ్యం సూత్రాలపై దృష్టి సారించి వంట, తాగునీళ్లకు కుండలను వాడుతున్నారు. మట్టి పాత్రలు తిరిగి జనజీవన స్రవంతిలో కనిపిస్తున్నాయి. మట్టికుండలోని నీళ్లు మనస్సుకు హాయి, శరీరానికి ఉపశమనాన్ని కలిగిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

పుష్కలంగా లవణాలు..

ఎండలు ముదురుతుండటంతో ఒక పక్క ఉక్కపోత, మరోవైపు మండుటెండలు. ఇలాంటి పరిస్థితుల్లో మట్టికుండ అనగానే ఎవరికైనా చల్లని నీళ్లు గుర్తుకు వస్తాయి. చల్లివేంద్రాలు అంటే మట్టికుండలు కన్పిస్తాయి. ఈ కుండలోని నీళ్లు తాగితే వేసవి తాపం తీరుతుంది. అల్కలీన్ లక్షణాలు నీటిలోని పీహెచ్ స్థాయిని సమతుల్యం చేస్తాయని చెబుతారు. జీవక్రియ మెరుగుపడి పొట్టకు ఇబ్బంది లేకుండా చేస్తాయన్న పేరుంది. అంతేకాక ఖనిజాలు, లవణాలు పుష్కలంగా అందుతాయి.

నగరంతో పాటు మలక్‌పేట నియోజకవర్గ ప్రాంతాల్లో మట్టికుండల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై స్టాల్స్ వేసి విక్రయిస్తున్నారు. అదే విధంగా స్థానికంగా కుమ్మరి వృత్తిదారులు కూడా తమ నివాసాల వద్ద విక్రయిస్తున్నారు. ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో చలివేంద్రాలలో ఎక్కడ చూసినా మట్టి కుండలే కనిపిస్తాయి. ప్రతీ స్టాల్లో ఒక్కో రకం కుండలు ఉంటాయి. వీటితో పాటు ఇంట్లో ఉపయోగించుకోవడానికి మట్టిపాత్రలు అమ్ముతున్నారు. కుండకు రూ. 150 నుంచి రూ.450 విక్రయిస్తున్నట్లు, ట్యాప్ బిగించి ఉన్న వాటికి సైజును బట్టి ధర ఉంటుందని విక్రయదారులు తెలిపారు.


కుండలకు అమర్చిన నల్లాలు

కుండ నీరే మంచిది..



సాధారణంగా మనిషి శరీరం అమ్లస్వభావం కలిగి ఉంటుంది. మట్టి అల్కలిన్, కుండనీళ్లు తాగినప్పుడు శరీర ఆమ్ల స్వభావంతో చర్య జరుపుతుంది. సరైన పీహెచ్‌కు దోహదపడుతుంది. భూమి వివిధ ఖనిజ లవణాల సహజ గణి, దీని నుంచి వచ్చిన మట్టితో చేసే కుండలు, సామగ్రి ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తుంది.

–దండం రాజశేఖర్‌రెడ్డి, శాలివాహననగర్

నీళ్లు సహజంగానే చల్లబడతాయి..



మనిషి నాగరికత నేర్చుకున్న తర్వాత మొదట వంట చేసింది మట్టి పాత్రలలోనే అని చెబుతారు. మన పూర్వీకులు కూడా అలాగే చేశారు. పల్లెల్లో ప్రజలు మట్టికుండలోని నీటికే ఎక్కువగా మొగ్గు చూపుతారు. ఇప్పుడు నగరవాసులు సైతం మట్టి కుండల వైపే చూస్తున్నారు. వీటిలో నీళ్లు సహజంగా చల్లబడతాయి. ఆరోగ్యానికి శ్రేయస్కరమని చాలా మంది తాగడానికి ఇష్టపడుతున్నారు.

–బొక్క గోవర్ధన్‌రెడ్డి, మూసారంబాగ్

ఆకట్టుకునే వెరైటీలు..



ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి జనం పాతవాటి వైపు పరుగు పెడుతున్నారు. అదే రకంగా మట్టిపాత్రల వాడకంపై దృష్టి మళ్లింది. మారుతున్న కాలానుగుణంగా కొనుగోదారుల అభిరుచులను బట్టి కుండలతో పాటే రకరకాల మట్టిపాత్రలను తయారు చేస్తున్నాం. నవతరం కూడా వీటిని వినియోగించడానికి మక్కువ చూపుతున్నారు.

–కుమ్మరి రాజు, తయారీదారుడు మూసారంబాగ్

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.13, వంకాయ రూ.18, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.09, క్యారెట్ రూ.18, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.24, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.21, సొరకాయ రూ.09, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.65, చామగడ్డ రూ.40, మునగ రూ.23, కందగడ్డ రూ.75, బీట్‌రూట్ రూ.13, కీర రూ.23, బీన్స్ రూ.55, క్యాప్సికమ్ రూ.35. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

సన్న బియ్యం పంపిణీకి బ్రేక్


మలక్‌పేట సర్కిల్‌–1 కార్యాలయం

చాదర్‌ఘాట్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ నెల ఒకటవ తేదీ నుంచి ఇవ్వాల్సిన సన్న బియ్యం పంపిణీకి బ్రేక్ పడింది. మలక్‌పేట సర్కిల్‌–1 పరిధిలోని 69 రేషన్ షాపుల పరిధిలో 68,875 కార్డుదారులకు నిరాశే మిగిలింది. ఉగాది కానుకగా ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది. అయితే కోడ్ నేపథ్యంలో సన్న బియ్యం పంపిణీ చేపట్టవద్దని ఉత్తర్వులు రావడంతో ఏప్రిల్ నెల కోటా కింద దొడ్డు బియ్యం పంపిణీ చేయాలని అధికారులు ఆదేశించారు.

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి కార్పొరేటర్‌కు లేదు


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్ ఎఫ్‌సీఐ కాలనీలో యూజీడీ పనులకు తానే ప్రొసీడింగ్ ఆర్డర్ తెచ్చానని, ఎమ్మెల్యే ఎలా శంకుస్థాపన చేస్తారని రాద్ధాంతం చేస్తున్న కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి నాలుగేళ్లుగా ఇలాంటి ప్రొసీడింగ్ ఆర్డర్లు ఎన్ని తెచ్చారో చూపెట్టాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ మాట్లాడారు. వనస్థలిపురం డివిజన్‌లో పలు అభివృద్ధి పనుల విషయంలో శంకుస్థాపనకై ఎమ్మెల్యే పీఏ కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డికి ఫోన్ చేస్తే ఆయన నేను జిల్లా ఇన్‌చార్జి మంత్రిని తీసుకువస్తానని చెప్పి, తదనంతరం ఎవరికీ సమాచారం ఇవ్వకుండానే మార్చి 28న ఒక్కడే వెళ్లి రేడియో కాలనీలో కొబ్బరికాయ కొట్టింది నిజమా, కాదా అని ప్రశ్నించారు. వనస్థలిపురంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఏం అభివృద్ధి చేయలేదని అంటున్నారు.. అద్భుతమైన పార్క్, సీనియర్ సిటిజన్స్ భవనం, కమ్యూనిటీహాల్ ఎవరి ఆధ్వర్యంలో నిర్మించారో గుర్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మిట్టా రామ్మోహన్, రాంబాబు, రవి, రాజేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

ఆటిజం పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం


మాట్లాడుతూ పావని కిరణ్మయి

నాగోలు: శిశువులు సంపూర్ణ ఆరోగ్యంతో జన్మించాలంటే, గర్భస్థ సమయంలో మనఃస్థితి అలవాట్ల విషయంలో తల్లులు జాగ్రత్తలు పాటించాలని యశోదా హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ విజయ సారథి సూచించారు. ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా 'ఆటిజం పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర, ఎదుర్కొంటున్న సవాళ్లు'అనే అంశంపై కొత్తపేటలోని మానస స్పెషల్ స్కూల్‌లో బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయసారథి మాట్లాడుతూ.. తల్లులు గర్భస్థ సమయంలో డాక్టర్ల సూచనల మేరకు సరైన ఆహారం అలవాట్లు చేసుకోవాలని సూచించారు. ఆటిజం ఉన్న పిల్లలను వికలాంగులుగా కాకుండా ప్రత్యేక అవసరాలు, ప్రత్యేక ప్రతిభ గల పిల్లలుగా చూడాలన్నారు. ఆటిజం ఉన్న పిల్లల్లో ఉన్న ప్రత్యేక ప్రతిభలు గుర్తించి, వారిని ప్రోత్సహించాలని సూచించారు. భూమి ఆకర్షణ శక్తిని కనుగొన్న ఐజక్ న్యూటన్, శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, మన పురాణాల్లో అష్టావక్రుడు, నేటి తరంలో ఎలాన్ మాస్క్ వివిధ రకాల ఆటిజం లక్షణాలు ప్రేత్యేక ప్రతిభలు కలవారేనని గుర్తుచేశారు. సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో బయోకెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. పావని కిరణ్మయి మాట్లాడుతూ.. శిశువుల రెండు మూడు నెలల వయస్సు ఉన్నప్పుడే వారు సరిగా నవ్వని పరిస్థితులలో ఆటిజం లక్షణాలు గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ నీరజ చిలుకోటి, సైకాలజీ డిపార్ట్మెంట్ హెడ్ జకియా మస్రూర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై లాఠీచార్జి దారుణం


క్రాంతి

నాగోలు: రాష్ట్ర ప్రభుత్వం 400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమి అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నా విద్యార్థులపై లాఠీచార్జి చేయడం సిగ్గుచేటని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతి పేర్కొన్నారు. హెచ్‌సీయూ భూమిని విద్యాభివృద్ధికి ఉపయోగించాల్సింది పోయి ప్రవేట్ సంస్థలకు అమ్మడం తగదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒంటెద్దు పోకడ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నాగోలు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నాగోలు నువ్వులబండలో నివాసముండే నేనవాత్ ఉషారాం నాయక్(50) ఆటో డ్రైవర్. గత నెల 26న జైపురికాలనీ నుంచి నాగోలు వైపు ఆటో తీసుకుని వస్తున్నాడు. ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహనాన్ని ఉషారాం నాయక్ రాంగ్ రూట్లో వెళ్లి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న చంద్రగిరి శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరిని చికిత్స నిమిత్తం వివిధ హాస్పిటల్‌లో చేర్పించారు. గాయపడిన శ్రీను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఉషారాం నాయక్ కుటుంబ సభ్యులు రెండ్రోజుల తర్వాత నాగోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వస్తే రాంగ్ రూట్ వచ్చి ఢీ కొట్టి మళ్లీ ఎలా ఫిర్యాదు చేస్తారని ప్రశ్నించి ఫిర్యాదు తీసుకులేదని ఉషారాం నాయక్ కుటుంబ సభ్యులు ఆరోపించారు. గాంధీ హాస్పిటల్ చికిత్స పొందుతున్న ఉషారాం నాయక్ బుధవారం మృతి చెందాడు. పోలీసులు మా కేసు తీసుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఉషారాం నాయక్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని నాగోలు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు.

పనుల ప్రారంభోత్సవాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘిస్తున్నారు

మన్సూరాబాద్: ప్రభుత్వ నిధులతో నిర్మించే కమ్యూనిటీహాల్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు ఇతరత్రా అభివృద్ధి పనుల్లో ప్రజాప్రతినిధులు ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు ఎవరికివారు టెంకాయలు కొట్టి శిలాఫలకాలు ఏర్పాటు చేసుకుంటున్నారని వారిని నియంత్రించాలన్నారు. నిబంధనల ప్రకారం ప్రొటోకాల్ పాటిస్తూ శిలాఫలకాలను ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఎమ్మెల్యే ఇష్టానుసారంగా శిలాఫలకాలను ఏర్పాటు చేసి నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను తొలగించి అధికారింగా ఏర్పాటు చేయాలని జెడ్సీ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

ఎర్లీబర్డ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చాదర్‌ఘాట్: మలక్‌పేట సర్కిల్‌–6 పరిధిలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఎర్లీబర్డ్ పథకం ప్రారంభించినట్లు డీసీ జయంత్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి 30 వరకు ముందస్తు ఆస్తిపన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితిని ప్రభుత్వం కల్పిస్తోందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఒకరి అరెస్టు

సైదాబాద్: బార్‌లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న వారిపై సైదాబాద్ పోలీసులు దాడి చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి సైదాబాద్‌లోని శివగంగా బార్‌లో ఇద్దరు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఎం.రమేష్‌బాబును అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ. 12,280, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే అతనితో పాటు బెట్టింగ్ చేస్తున్న లాలూయాదవ్ పరారైనట్లు పోలీసులు తెలిపారు.

బీసీ పోరుగర్జనకు తరలిన నాయకులు



దిల్‌సుఖ్‌నగర్: బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడానికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని సీఎం పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీల పోరు గర్జన మహాధర్నాలో నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ధనరాజు గౌడ్, వెంకటేష్ గౌడ్, మేదరి అజయ్ కుమార్, రాజు, రాఘవ, చేగురి రమేష్, శివ, తోట శ్రీనివాస్, మహేష్ యాదవ్, జితేందర్ గౌడ్, సతీష్ పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు


ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వనస్థలిపురం: వనస్థలిపురం హిల్‌కాలనీలోని రాజ్యలక్ష్మీ గోదా సమేత శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 3 నుంచి 8 వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను బుధవారం విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి నిత్యం అభిషేకం, పుష్పార్చన, హోమం, విష్ణు సహస్రనామ, రామాయణ, దివ్యప్రబంధ పారాయణం, ఊయలసేవ, తిరువీధి ఊరేగింపు, 6న శ్రీ సీతారామ కల్యాణం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమురుగోటి లక్ష్మారావు, ప్రధాన కార్యదర్శి చింతల రవికుమార్, కోశాధికారి డా.పి.పద్మనాభరావు, సహాయ కార్యదర్శులు పి.శ్రీధర్‌రావు, భవాని ప్రమోద్‌కుమార్, సభ్యులు టి.విజయకుమార్, పి.వెంకటనారాయణ, పి.సత్యనారాయణ, పి.విద్యాసాగర్ రావు, జె.మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలి



అవార్డులు అందజేస్తున్న అయ్యప్ప అరుణాచలం

చైతన్యపురి: హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ కోదండరాంనగర్ కమ్యూనిటీ హాల్లో మెగా లీగల్ సెమినార్ నిర్వహించారు. ఆర్గనైజేషన్ తెలంగాణ చీఫ్ సెక్రటరి రవీందర్, రాంచందర్ న్యాయ సంబంధమైన పలు అంశాలను వివరించారు. కిందిస్థాయి ప్రజలకు చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించేందుకు సభ్యులు కృషి చేయాలన్నారు. సమాజంలో అందరికి సమన్యాయం జరిగేలా చూడాలన్నారు. ఆర్గనైజేషన్ విధి విధానాల గురించి వివరించారు. అనంతరం నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ అయ్యప్ప అరుణాచలం బెస్ట్ ఎన్‌జీఓ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ మెంబర్ జయంతిరవి, తెలంగాణ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీలత, శశికళ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో పారదర్శకత పాటించాలి

బడంగ్‌పేట్: రేషన్‌షాపుల్లో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ కార్పొరేషన్ 1, 2 అధ్యక్షులు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలోని పేదల కోసం గరీబ్ కల్యాణ యోజక పథకాన్ని తీసుకొచ్చి తెల్లకార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు సరుకులు సరఫరా చేస్తున్నారని గుర్తుచేశారు. బాలాపూర్ మండలంలోని అన్ని రేషన్ దుకాణంలో ప్రధాని మోదీ చిత్రపటాన్ని ఉంచేలా చూడాలని కోరారు. అలాగే బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ఉంచినట్లుగానే ప్రధాని చిత్రపటాన్ని విధిగా ఉంచాలని కోరుతూ మోదీ చిత్రపటాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నడికుడి యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అనితప్రభాకర్, గూడెపు ఇంద్రసేన, నాయకులు నిమ్మల రవికాంత్‌గౌడ్, యాతం వెంకటేశ్, సైదులు తదితరులు ఉన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాహెబ్‌నగర్‌లో సాహెబ్‌నగర్ గౌడ్ సంఘం అధ్యక్షులు మహేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ పాల్గొని పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నీళ్లకృష్ణగౌడ్, నీళ్ల అశోక్‌గౌడ్, కొత్త శ్రీధర్‌గౌడ్, వికాస్‌గౌడ్, పున్నయ్యగౌడ్, నాగరాజుగౌడ్, పరమేశ్వర్‌గౌడ్, రవీందర్‌గౌడ్, కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

- బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామరంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మొద్దులచ్చిరెడ్డి, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

నాగోలులో..

నాగోలు: కొత్తపేట డివిజన్ న్యూ నాగోలు సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్‌కే డాంగే భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సర్దాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ.. భారతదేశంలోని దక్కన్ పీఠభూమిలో మొఘల్ పాలకులు ఆక్రమించుకున్న తెలంగాణ ప్రాంతాలను విముక్తి చేయడానికి మొట్టమొదటి సైన్యాన్ని ఏర్పాటు చేసిన బహుజన తిరుగుబాటు నాయకుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల్, మల్లేష్, రవి, ఆంజనేయులు పాల్గొన్నారు..


పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు


చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం


పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు